# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 3 | మే | 2025 | పేజీలు: 6




బాలికల భవిష్యత్‌కి

## బలమైన బాట బాలశక్తి

కలెక్టర్ అభిలాష అభినవ్

2

## మే 5 నుంచి 28 జిల్లాలలోని ఒక్కో మండలంలో

# రెవెన్యూ సదస్సులు

### 20 వ తేదీలోపు సదస్సులు పూర్తయ్యేలా ప్రణాళిక

### ఇందిరమ్మ ఇళ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

### రెవెన్యు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి)** సమగ్ర అధ్యయనం జరిపిన మీదట రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం క్షేత్రస్థాయిలో పక ద్బందీగా అమలయ్యేలా చూ డాలని రాష్ట్ర రెవెన్యూ, సమా చార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సచివా లయం నుంచి శుక్రవారం ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి కె.రా మకృష్ణ రావుతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూభారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలె క్టర్ లు, పోలీస్ కమిషనర్లు, ఎ స్పీలతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ, ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో నిర్వ హించిన మాదిరిగానే ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో పైలట్ ప్రాతిపదికన రెవెన్యూ స దస్సులను నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్ల నే తృత్వంలో ప్రతి మండలానికి రెండు బృందాలను నియమిం చాలని, ప్రతీ బృందంలో తహసీల్దార్, సర్వేయర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తప్పనిసరిగా ఉండే లా చూడాలని, ఉదయం నుం డి సాయంత్రం వరకు ఈ బృం దాలు నిర్దేశిత ..మిగతా 2లో




## ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

జిల్లా పోలీసులకు మెడి లైఫ్, శ్రీ విష్ణు, రిమ్స్ వారి సహకారం తో మెగా మెడికల్ క్యాంపు

పోలీసు సిబ్బంది ఆరోగ్యాల వి షయం ఆలోచించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపిన సిబ్బం ది

25 డాక్టర్లతో మెగా వైద్య శిబి రం.. 400 సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు

కార్డియాలజీ, గైనకాలజీ, పల్మ నాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీలలో వైద్య పరీక్షలు

రక్త పరీక్షలు, టుడి ఈకో, ఈసీ జీ, పలమనాలజీ, షుగర్ బిపి లలో వైద్య పరీక్షల నిర్వహణ

2

## నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాలకు వచ్చే అభ్య ర్థులు ఐడి కార్డు, అడ్మిట్ కార్డ్ (హాల్ టికెట్), 2 ఫొటోలు త మ వెంట తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2





# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి)** ఈ నెల 4న మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగను న్ననీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలె క్టర్ రాజర్షి షా సంబంధిత ఆయా కేంద్రాల చీఫ్ సుపరెం డెంట్ లను ఆదేశించారు .శుక్ర వారం జిల్లాలో 7 కేంద్రాలలో నిర్వహిస్తున్న నీట్ పరీక్ష సం దర్భంగా పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ తో కలసి పరిశీలించారు. ఈ సం దర్భంగా ఏడు కేంద్రాలు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల బాలికలు, ప్రభుత్వ బాలికల పాఠశాల భుక్తాపూర్, ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఆర్ట్స్, కామర్స్, బంగారి గూడ తెలంగాణ మోడల్ స్కూల్, తెలంగాణ రెసిడెన్షి యల్ మైనార్టీ స్కూల్ లో 2 కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందనీ వివరించారు. జి ల్లాలో 1659 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపా రు. అభ్యర్థుల కనుగుణంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏ ర్పాటు చేశామని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు అను మతించడం జరుగుతుందని, స్ట్రాంగ్ రూమ్ ల నుండి ప్రశ్న పత్రాలు, పరీక్ష సామాగ్రిని పక డ్బందీ పోలీస్ బందోబస్తు మ ధ్య తరలింపు, పరీక్షా కేంద్రాల లో తాగునీరు, ఏ.ఎన్.ఎం బృందాలను అందుబాటులో ఉండాలని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అన్ని సదుపాయా లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అ న్నారు.

### నిషేధించబడిన అంశాలు

అభ్యర్థులు ఎట్టి పరిస్థితు ల్లో నూ పరీక్షా కేంద్రం లోపల కింది వస్తువులను తీసుకెళ్లడానికి అ నుమతించరు. బ్యాగ్‌లు/బ్యాగేజీ/డబ్బు మొదలైన అభ్యర్థు లు తీసుకొచ్చిన ఏదైనా వస్తు వును భద్రపరిచే బాధ్యత పరీ క్షా కేంద్రం వహించదు. టె క్స్టువల్ మెటీరియల్ (ముద్రిం చబడిన లేదా వ్రాసినవి), కా గితాల బిట్స్, జ్యామితి/పెన్/పెన్సిల్ బాక్స్, ప్లాస్టిక్ పర్సు, కాలిక్యులేటర్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్‌లు, ఎరేజర్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, ఎలక్ట్రానిక్ పెన్/స్కానర్ మొ దలైన ఏదైనా స్టేషనరీ వస్తువు. మెబైల్ ఫోన్, బ్లూటూత్, ఇ యర్‌ఫోన్‌లు, మైక్రోఫోన్, పేజ ర్, హెల్త్ బ్యాండ్ మొదలైన ఏదైనా కమ్యూనికేషన్ పరిక రం. వాలెట్, గాగుల్స్, హ్యాం డ్‌బ్యాగ్‌లు, బెల్ట్, క్యాప్ మొద లైన ఇతర వస్తువులు,ఏదైనా వాచ్/రిస్ట్ వాచ్, బ్రాస్‌లెట్, కె మెరా మొదలైనవి. ఏదైనా ఆభరణం/లోహ వస్తువులు. ఏదైనా ఆహార పదార్థాలు తె రవబడిన లేదా ప్యాక్ చేయ బడినవి, వాటర్ బాటిల్ మొద లైనవి. మైక్రోచిప్, కెమెరా, బ్లూ టూత్ పరికరం మొదలైన క మ్యూనికేషన్ పరికరాలను దా చడం ద్వారా అన్యాయమైన మార్గాల కోసం ఉపయోగించ బడే ఏదైనా ఇతర వస్తువు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థి కేం ద్రం లోపల నిషేధించబడిన ఏ దైనా వస్తువును కలిగి ఉన్నట్ల యితే, అది అన్యాయమైన మార్గాలను ఉపయోగించినట్లు పరిగణించబడుతుంది.సంబంధిత నిబంధనలకు అనుగు ణంగా అభ్యర్థిపై చర్య తీసుకో బడుతుంది.పరీక్షా వేదిక / తర గతి గదిలో ఖచ్చితంగా నిషే ధించబడింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆ యా కేంద్రాల సెంటర్ సుపరెం డెంట్ లు, కేంద్రీయ విద్యాల య కో ఆర్డినేటర్ అశోక్, డి ప్యూటి కో ఆర్డినేషన్ విశాఖ వాగ్మారే, ఎంఈఓ, తదితరులు ఉన్నారు.

# మే 5 నుంచి 28 జిల్లాలలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు

మొదటి పేజీ తరువాయి...

గ్రామంలోనే ఉం టూ భూ సమస్యలపై ప్రజలు, రైతుల నుండి అర్జీలు స్వీకరిం చాలన్నారు. రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ వరకు పరి ష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించ డం లేదనే విషయాన్నిలిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దర ఖాస్తును తిరస్కరించాలని తె లిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాల ని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబం ధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివ రాలను సేకరించాలని సూచిం చారు. కబ్జాలకు, అన్యాక్రాంతా నికి గురైన ప్రభుత్వ భూముల ను సైతం గుర్తించి తిరిగి స్వాధీ నం చేసుకుని పక్కాగా వాటి వివరాలను రికార్డులలో పొం దుపర్చాలని ఆదేశించారు.భూ భారతి నూతన చట్టంపై రా ష్ట్రంలో 605 మండలాలకు గా ను ఇప్పటివరకు 590 మండ లాల్లో అవగాహన సదస్సుల ను నిర్వహించడం జరిగిందని, 85,527 మంది పౌరులు, 1,62,577 మంది రైతులు అవ గాహన సదస్సులలో పాల్గొ న్నారని మంత్రి వివరించారు. ఇదిలాఉండగా, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఒక్కో నియోజకవర్గానికి కేటాయించి న 3,500 ఇండ్లకు గాను లబ్ది దారుల ఎంపిక ప్రక్రియను మ రింత వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన లబ్ది దారులను ఎంపిక చేసిన వెం టనే ఏరోజుకు ఆ రోజు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు జాబితా ను పంపి వారి ఆమోదం తీసు కోవాలని, ప్రతి నియోజక వ ర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీ సం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయా లని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాం టి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేశారు.అనర్హులని తేలి తే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నా రు. లబ్ధిదారుల చెక్ లిస్ట్ ను మున్సిపల్ కమిషనర్లు,



ఎంపీ డీఓ లు తమ అధీనంలో జాగ్ర త్తగా భద్రపర్చాలని అన్నారు. లబ్ధిదారులు ఇంటిని 400 చద రపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం చేప ట్టేలా చూడాలన్నారు. అధికా రులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, మంజూరీ తెలుప బడిన ప్రతి లబ్ధిదారుడు వెం టనే ఇళ్ల నిర్మాణాలు ప్రారం భించి నిర్ణీత గడువులోపు పూ ర్తి చేసుకునేలా అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరపాల న్నారు. అదే సమయంలో ని బంధనలకు అనుగుణంగా నా ణ్యతతో ఇంటి నిర్మాణ పను లు జరిగేలా పర్యవేక్షణ చేయా లని, ఈ మేరకు ఏ.ఈ స్థాయి అధికారులను ప్రతి మండలా నికి ఒకరు చొప్పున కేటాయి స్తున్నామని మంత్రి తెలిపారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి తక్షణమే లబ్ధిదారుల ఖాతా లలోకి ఇందిరమ్మ ఇళ్ల పథకం డబ్బులను జమ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫ రెన్స్ లోజిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ణి ఖుష్బూ గుప్తా, ట్రైనీ కలెక్ట ర్ సలోని, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అదనపు ఎస్పీ సురెందర్,సంబంధిత శాఖల అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి)** పోలీసు సిబ్బంది 24 గంటలు విధులను నిర్వర్తిస్తూ ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తారని ఆరో గ్యం పట్ల ఎటువంటి అశ్రద్ధ వ హించకుండా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ సూచించారు. పోలీసు సి బ్బంది ఆరోగ్యం పట్ల ముంద స్తుగా ఆలోచించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉచి తంగా మేడిలైఫ్ మంచిర్యాల మరియు రిమ్స్, శ్రీ విష్ణు న్యూ రో ఆదిలాబాద్ వారి సహకా రంతో కార్డియాలజీ, గైనకాల జీ, పల్మనాలజీ, జనరల్ ఫిజీ షియన్, జనరల్ మెడిసిన్, గై నకాలజీ, పీడియాట్రిషన్, ఆ ర్థోపెడిక్ ఇలాంటి విభాగాలలో సిబ్బందికి, వారి కుటుంబ స భ్యులకు వైద్య పరీక్షలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. మొద టగా జిల్లా ఎస్పీ, వైద్య బృం దం కలిసి రిబ్బన్ కట్ చేసి మె గా వైద్య శిబిరాన్ని ప్రారంభిం చారు. తదుపరి వైద్య శిబిరం ను పరిశీలించి వైద్య సిబ్బంది తో అన్ని రకాల టెస్టులను సి బ్బందికి నిర్వహించాలని సూ చించారు. సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని ముందస్తు గా ఆలోచించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు పోలీసు అసోసియేషన్ జిల్లా ఎస్పీకి ప్ర త్యేక ధన్యవాదాలు తెలియ జే శారు. ఈ కార్యక్రమంలో డి ఎ స్పిలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, అసోసియేషన్ అ ధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వ ర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు టి ము రళి, నవీన్ కుమార్, కార్తీక్, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.




# బాలికల భవిష్యత్‌కి బలమైన బాట బాలశక్తి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే2 ,( ప్రజాజ్యోతి ).** బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ సంస్థలోరాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజినల్ డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణ ఆహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న 'బాలశక్తి' కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్, ఫైనాన్షియల్ లిటరసీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎక్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు. బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం, వెల్నెస్, ఆర్థిక అవగాహన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, బాలికలకు పోషకాహారం, కళ్లద్దాలు, అవసరమైన వైద్యసాయం అందించినట్లు పేర్కొన్నారు. బాలికల్లో ఆర్థిక, సాంఘిక అవగాహన, క్రమశిక్షణ పెంచేందుకు జిల్లాలోని ప్రముఖ బ్యాంకులకు, ప్రభుత్వ రంగ సంస్థలకు, చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులు సందర్శించినట్లు తెలిపారు. కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి స్కిల్ కోర్సులు అమలు చేస్తున్నామని తెలిపారు. నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలల విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడంతో వారికి విశేష అనుభవం లభించిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ రమేష్, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ, జిల్లాల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తోతుల అరుణ్ మర్యాదపూర్వక భేటీ

**బోథ్, మే 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె రామకృష్ణారావు ఐఏఎస్ ఇటీవల నియమతులయ్యారు. దీంతో శుక్రవారం సోనాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు తుల అరుణ్ కుమార్ హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదగాపూర్వక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఇంతకు పూర్వం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా పనిచేసి నేడు రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా నియమితులు కావడంతో శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నో సహజ వనరులు ఉన్న ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధాన కార్యదర్శిని కోరినట్లు తెలిపారు.



## టాలెంట్ టెస్ట్ విజేతలతో ఎఆర్ఎస్ నిర్వాహకులు

**ఖానాపూర్ మే 2( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలో గల ఎఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో నాలుగో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉచిత వేసవి క్లాసులు నిర్వహించేందుకు టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా టెస్టులో విజేతలైన విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో ఎఆర్ఎస్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు సమావేశం అయ్యారు విజేతలైన విద్యార్థులకు ఉచిత బోధన తరగతులు నిర్వహిస్తామని బల్కం విజేందర్ డి లక్ష్మణ్ నరేష్ లు తెలిపారు కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బుఖ్య రమేష్ నాయక్ ఏం సి మాజీ వైస్ చైర్మన్ శనిగారపు శ్రవణ్ జన్నారం శంకర్ అల్వాల శ్రీనివాస్ అజిజ్ గట్ల రవి రాజేశ్వర్ ప్రవళిక మమత బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మేడే ఉత్సవాల్లో రాజకీయాలా?

### కార్మిక సంక్షేమ కనీస వేతనాల పెంపును విస్మరించిన ప్రభుత్వం

### ముంజం శ్రీనివాస్ సిఐ టియు జిల్లా కార్యదర్శి



**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 2 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం మాట్లరాజు అధ్యక్షతన మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని వేతనాలు లేని పక్షంలో నిరువాదిక సమ్మెకు దిగాలని సమావేశం లో తీర్మానించింది సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ఆశతో ఎదురుచూసిన కార్మిక వర్గాన్ని మేడే ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన మేడే సందేశం నిరాశపరిచిందన్నారు ముఖ్యమంత్రి ఉపన్యాసం తూతూ మంత్రాంలా సింగరేణి గిగ్ వర్కర్స్ గురించి నామమాత్రపు ప్రస్తావన చేసి రాష్ట్రలో కార్మికులేదుర్కొంటున్న షెడ్యూల్ పరిశ్రమల కార్మికుల కనీసం వేతనాల పెంపు జీవోల జారీ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యగ భద్రత పర్మినెంట్ స్కీమ్ వర్కర్స్ కి వేతనాల పెంపు గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు మునిసిపల్ కార్మికులకు వేతనాల పెంపు హమాలి ప్రవేట్ ట్రాన్సపోర్టు కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు లాంటి ప్రధాన సమస్యలను మరుగున పెట్టి మేడే ఉత్సవాల్లో రాజకీయాలాడటం సరైంది కాదని సీఐటీయూ అభిప్రాయపడుతుంది. రాష్ట్ర ఆర్థిక భాధలు చెప్పుకోవడం మినహా కోటి 20 లక్షల మంది కార్మికుల కనీసవేతనాల పై ప్రకటనలేదు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోని పయనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా రవీంద్ర భారతిలో జరిగిన శ్రమ శక్తి అవార్డులు మరియు ఉత్తమ యాజమాన్య అవార్డుల ప్రదానం సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన మేడే సందేశం రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై వివరణలు గత ప్రభుత్వం పై విమర్శలు మినహా ఈ రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది ఆశగా ఎదురుచూసిన కనీస వేతనాలపై ఎటువంటి ప్రకటన చేయలేదు ముఖ్యమంత్రి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి పదేపదే మాట్లాడారు ఆర్టీసీలో కార్మికులు సమ్మె లు చేయవద్ద సమ్మెల వల్ల మరింత నష్టం జరుగుతుందని చెప్పారు. కాని వారి సమస్యలకు పరిష్కారం చూపలేదు . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ప్రతినెల 12 వేల కోట్ల రూపాయల లోటుతో నడుస్తుందని ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కార్మికులు ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై నయా పైసా భారం పడని కోటి 20 లక్షల మందికి మేలు చేసే కనీస వేతనాల పై స్పందించలేదు. ఈనెల 22న మరియు 29న కనీస వేతన సలహా మండలి సమావేశాల సందర్భంగా తీర్మానాలు ఆమోదించినట్లు మే 1న ముఖ్యమంత్రి తోటి ప్రకటన చేయించి కార్మిక వర్గానికి తీపి కబురు చెబుతామని ప్రకటించారు. దీనితో రాష్ట్రంలో కార్మిక వర్గం మే 1న కనీస వేతనాలు పెంచుతారని తమకు తీపిక బరువు వస్తుందని ముఖ్యమంత్రి సందేశం కోసం ఆశతో ఎదురు చూశారు. ఆశతో ఎదురుచూసిన కార్మిక వర్గానికి నిరాశే ఎదురైంది సభ ప్రారంభంలో మినిమం వేజ్ అడ్వైజరి బోర్డు చైర్మన్ ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరలో కనీస వేతనాలు విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి దానిని ప్రస్తావించకపోవడం కనీస వేతనాల గురించి మాట మాత్రం కూడా మాట్లాడకపోవడం ప్రభుత్వం యొక్క వర్గ స్వభావాన్ని తెలియజేస్తుంది. ఇప్పటికే 2021 లో ఇచ్చిన కనీస వేతన జీవోలు 21 22 23 24 25 లను గెజిట్ చేయాలని, మిగతా షెడ్యూల్డ్ లో కనీస వేతనాలను సారించాలని రాష్ట్రంలోని కార్మిక వర్గం గత 4 సంవత్సరాలు గా ఆందోళన చేస్తుంది. రాష్ట్ర హైకోర్టు కూడా ఇప్పటికి మూడుసార్లు వాటిని గెజిట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేసింది దీనిని గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది నూతన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో కనీస వేతనాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికుల కనీస వేతనాలు పెంచడం వలన రాష్ట్ర ప్రభుత్వంపై ఒక్క పైసా ఆర్థిక భారం పడదు. కార్మిక వర్గం తాము కష్టించి సృష్టించిన సంపద నుండే తమ జీతాలను తీసుకుంటారు రాష్ట్రంలో కోటి 20 లక్షల మందికి కనీస వేతనాలు పెరిగితే వారి కొనుగోలు శక్తి పెరిగి రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది కొద్దిమందిగా ఉన్న యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి లాభాలను మరింత పెంచేందుకు కోటి 20 లక్షల మంది కార్మికుల కుటుంబాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉపవాసం ఉంచుతుంది కార్మికుల కనీస వేతన విషయంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాన్నే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తున్నట్లుగా కనిపిస్తుంది ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు తీర్పు ప్రకారం జి ఓ 21,22 23,24 25 లను గెజిట్ చేసి అమలు చేయాలని మిగతా షెడ్యూల్డ్ లో కూడా పై జీవోలలో ఉన్న వేతనాలకు తగ్గకుండా కనీస వేతన జీవోలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ లేదంటె గత టిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా కార్మిక వర్గ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సిఐటియు హెచ్చరిస్తున్నది.అన్నారు కార్యక్రమంలో మాట్ల రాజు శ్రీకాంత్ సమ్మయ్య శ్రీనివాస్ బాపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాస్ అర్హుల జాబితా సిద్ధం చేయాలి

### ఖానాపూర్, కడెం,పెంబి, దస్తురాబాద్ మండలాల బ్యాంకర్ల సమావేశం

**ఖానాపూర్ మే 2 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరా తలపెట్టిన పథకంలో దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను ఈనెల 20 వరకు ఆన్లైన్లో సిద్ధం చేయాలని లిడ్ బ్యాంకు అధికారి రాంభూపాల్ అన్నారు ఖానాపూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖానాపూర్ కడెం పెంబి దస్తురా బాద్ మండలాలకు చెందిన బ్యాంక్ అధికారుల స్పెషల్ ఆఫీసర్ల ఎంపీడీవోల సమావేశం శుక్రవారం నిర్వహించారు గ్రామ మండలాల వారిగా గ్రామసభలు ఏర్పాటుచేసి రాజు యో వికాస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి రుణాలు మంజూరు చేయాలి ఏ బ్యాంకు పరిధిలోకి వస్తాయో పూర్తిగా పరిశీలించి వ్యాపార వ్యవసాయ వృత్తిపరా పరిశ్రమ కేటగిరీలుగా కేటాయించాలన్నారు జూన్ 2 తేదీ వరకు రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన ఈ పథకం అమలు అయ్యేందుకు పూర్తిస్థాయిలో స్పెషల్ అధికారులు మండల స్థాయి అధికారులు కృషి సల్పాలన్నారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల బ్యాంక్ మేనేజర్లతో పాటు స్పెషల్ ఆఫీసర్ జీవరత్నం ఖానాపూర్ ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావు ఇతర మండలాల ఎంపీడీవోలు స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు






## బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ప్రారంభం

**రామకృష్ణాపూర్, మే02 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని 14వ వార్డు పోచమ్మ బస్తీలో యూత్ ఆధ్వర్యంలో బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ను పట్టణ ఎస్సై జి రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వేసవి కాలంలో క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. అనంతరం కాలనీవాసులు ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో పట్టణ అదనపు ఎస్సై లలిత, వార్డు మాజీ కౌన్సిలర్ గడ్డం విజయ- రాజు, ఎల్కటూరి ప్రభాకర్, మండల శీను, సప్పిడి ప్రశాంత్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు మాచర్ల నాగరాజు, మాటూరి వికాస్, సలిగంటి శ్రావణ్, బస్తీ పెద్ద మనుషులు శంకరన్న, రాజయ్య, గట్టయ్య, రత్నం తదితరులు పాల్గొన్నారు.



## లాప తిని నేల రాలిన పశువుల మంద

**జొన్న లాప తిన్న( 7) పశువులు మృతి, 13 వరకు ప్రాణాపాయ స్థితిలో.....**

**సంఘటన స్థలానికి చేరుకొన్న పశు వైద్య సిబ్బంది.**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మే 2** బజార్హత్నూర్ మండలంలోని గోకొండ, బుర్కపల్లి గ్రామ శివారంలలో శుక్రవారం రోజు జొన్న పంట కోసినలాప తిని 7 మూగ జీవాలైన పశువులు మృతి చెందాగా ఇంకా 20 వరకు అశ్వస్థతకు గురి అవుతున్నాయని రైతులు అన్నారు రైతే రాజు గ్రూపులో సమాచారం చేరవేయగా పశువుల చికిత్స చేసే రైతుమిత్ర ఫిల్డ్ స్థాయి కంపోండర్, డాక్టర్ పర్వీజ్ ఆహ్మద్ లు హుటా హుటిన సంఘటన స్థలం కు చేరుకొని చికిత్సకు ఉపక్రమించారు. జొన్న పంట తీసిన తర్వాత మిగిలిన మోడు కర్రలకు వచ్చే జొన్న ఆకులను లాప అని అంటారు. ఈ లాప అనేది సహజంగా విషపూరితంగా ఉంటుంది. ఈ సంగతి మూగ జీవాలైన పశువులకు తెలియదు. రైతులకు అవగాహన లేదు. అవగాహన కల్పించే వారు లేరు. జొన్న లాప భూమిలోపల తేమ లేకుంటే ఎండలకు ఎండిపోతుంది. కానీ,ఇటీవల కురిసిన వర్షానికి ఆ లాప చిగురి%శీ%చి మూగ జంతువుల పాలిట శాపంగా మారింది.ఈ లాప విషపూరితంగాఉంటుంది. ఇలాంటి సంఘటనలు గతంలో చోటు చేసుకొన్నప్పటికి (రైతులు)పాడి రైతులు అనుభవం నుంచి పాఠాలు నేర్చుకోలేదు. ఫలితంగా జొన్న లాపను గోకొండ, బుర్కపల్లిలో తిన్న( 7) ఆవులు మృతి చెందాయి.మరో 13 ఆవులు ప్రాణాలతోకొట్టుమిట్టాడుతున్నాయి. అని అన్నారు అనంతరం మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందగానె గిర్ధవార్ రాథోడ్ నూర్ సింగ్ సంఘటన స్థలానికి చేరుకొని పశువుల యజమానుల నుండి వివరణ అడగడం జొన్న లాప తిని మునుపు ఏడు మరణించినవి ఆ తర్వాత 13 మరణించినవి మొత్తం సంఖ్య 20 ఆవులు మరణించినవి అని మండల గిర్ధవర్ రాథోడ్ నూర్ సింగ్ విచారణ చేయగా తెలిసినది 13 మంది యజమానుల పేర్లు. బర్ద వాల్ నానక్ సింగ్ (3).టాక్ డా నానక్ సింగ్( 4). మాటవన్ గులాబ్ సింగ్ (1). సభాడే చందర్ సింగ్(1). బర్ద వాల్ గులాబ్ సింగ్ 1). జాతీవే న్యాల్ సింగ్ 1). జాతివే సుభాష్ 1). నిస్తే హుషార్ సింగ్ 2). బనియారామ్1). బస్సీ హోర్సింగ్ 1).మటవాన్ కపూర్ చంద్ 2). గురువేసింగ్(1 ) భామన్ పరుశురాం (1) మొత్తం 13 మంది యజమానులు ఆ యొక్క మూగజీవుల మృతిని తట్టుకోలేకపోతున్నారు



# గ్రామసభలు ప్రజల అభిప్రాయాలకు అద్దం పట్టే వేదికలు

## జెడ్పీ సీఈవో గోవిందు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే2 ,( ప్రజాజ్యోతి ).** భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం, కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్ఆర్డీ), తెలంగాణ పంచాయతీరాజ్శాఖ భాగస్వామ్యంతో నిర్మల్లో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు.శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జెడ్పీ సీఈవో గోవిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామసభలు ప్రజల అభిప్రాయాలకు అద్దం పట్టే వేదికలని, ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ద్వారా పాలనలో పారదర్శకత, బాధ్యతా భావం పెరుగుతుందని తెలిపారు. శిక్షణ ద్వారా పంచాయతీ కార్యదర్శులు తమ విధులను మరింత మెరుగుపరుచుకునే అవగాహన పొందుతారని ఆయన వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామసభల ప్రాధాన్యం, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన, సమాచార హక్కు చట్ట అమలు, మహిళా సాధికారత, బాలల సంరక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మొదటి రోజు గురువారం కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు, మహిళా గ్రామసభలు, స్వయం సహాయక బృందాలతో సమన్వయం వంటి అంశాలపై నిపుణులు అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్హెచ్ఆర్డీ ఆదిలాబాద్ శిక్షణ కేంద్ర మేనేజర్ ఏ. రాజేశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, రిసోర్స్ పర్సన్స్ సాయిప్రసాద్, తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మార్కండేయ ఆలయ వార్షికోత్సవం

**లక్ష్మణ చాంద, మే 2 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో శ్రీ మార్కండేయ స్వామి నాలుగవ వార్షికోత్సవ ఉత్సవాలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పుణ్యవచనము, అంకురారోర్పణం, గణపతి పూజ, ఆవాహిత దేవత హెూమం, కళ్యాణం, అన్నదానం, సాయంత్రం వేళ వీధి వీధిన విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ ప్రాంగణం అధిక సంఖ్యలో భక్తులు రావడం వలన కిటకిటలాడింది. వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులకు గ్రామస్తులకు మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సిరిపురం ఆనంద్, జనరల్ సెక్రెటరీ బి. లక్ష్మీనారాయణ, సంఘ సభ్యులు తలకొక్కుల చిన్న ముత్తన్న, గోవర్ధన్, ఐట్ల శ్రీనివాస్, బ్రహ్మదండి లక్ష్మన్న, మంగళపల్లి సాగర్, సిరిపురం నారాయణ, దూస సందీప్, భీమ వినోద్, బ్రహ్మదండి సిద్దన్న, ఆలుగొట్టు వినీత్, నీలి జంగన్న, ఐట్ల రాజ లింగం, మంగళపల్లి గణేష్, బ్రహ్మదండి రమేష్ పద్మశాలి కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బలరాం.. భరోసా

**-పిల్లల చదువుకు అండగా ఉంటా**

**-రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్**

**బోథ్, మే 2 (ప్రజా జ్యోతి)** సోనాలమండలంలోనిసూర్యనగర్ సాకేరా గ్రామానికి చెందిన కుందూరు రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు బలరాం జాదవ్ మృతుని కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. అలాగే అతనికి ముగ్గురు చిన్నపిల్లలు ఉన్న విషయం గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కొంత ఆర్థిక సహాయం అందించి, పిల్లల చదువు కొరకు కచ్చితంగా అండగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసానిచ్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఏడవ తరగతి చదుకుంటున్న గుడిసె ధనుష్ ప్రమాదవాసత్తు బావి లో పడి మృతి చెందాడని తెలుసుకొని వారి తల్లిదండ్రులను కూడా ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొరె రవీందర్, రవికాంత్, శేఖర్, పవన్, గ్రామపెద్దలు, యూత్ సభ్యులు ఉన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రదర్శన

**బోథ్, మే 2 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఆయా గ్రామపంచాయతీలలో శుక్రవారం ప్రదర్శించినట్లు ఎంపీడీవో ఎల్ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ సిద్ధం చేసిన జాబితాలో నీ అంశాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రెండు రోజులలో రాతపూర్వకంగా గ్రామపంచాయతీలలో లేదా ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించి సమర్పించాలని సూచించారు.

# వైభవంగా భగవద్రామానుజుల జయంతి

## సమసమాజ స్థాపనకు కృషి శ్లాఘనీయం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే2 ,( ప్రజాజ్యోతి ). జిల్లా కేంద్రంలోని స్థానిక దేవరకోట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భగవద్రామానుజుల 1008 జయంతిని అత్యంతా వైభవంగా నిర్వహించారు . శ్రీవైష్ణవ సేవాసంఘం, ఆండాళ్ గోష్ఠి సంయుక్తంగా నిర్వహించిన ఈ ఉత్సవంలో ఉదయం రామానుజుల మూలవిరాట్, ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం చేశారు.విష్వక్సేనారాధన , పుణ్యాహవచనం జరిపించి తిరుప్పలాండు ,తిరుప్పావై,రామానుజనూత్తాది ,ధాటిపంచకం, మౌక్తికములు అనుసంధానం చేశారు . వివిధ రకాల పుష్పాలతో రామానుజ అష్టోత్తరం అనంతరం రామానుజుల వారి మూర్తితో ఆలయ మాడవీదులలో సేవను తీశారు. భగవద్రామానుజులు వెయ్యి ఏళ్ల క్రితమే అస్పృశ్యతా నివారణకు ఆధ్యాత్మిక పునాది వేశారని శ్రీవైష్ణవ సేవా సంఘం గౌరవాధ్యక్షులు శ్యామసుందరాచార్య వివరించారు. విశిష్టాద్వైత సిద్ధాంత ప్రాచుర్యానికి ఏనలేని సేవ చేశారని పేర్కొన్నారు . ఆలయాల జీర్ణోద్ధారణ తో పాటు పలు సంస్కరణలను చేశారన్నారు.తిరుమల, శ్రీరంగం లాంటి దివ్యక్షేత్రాలలో నేటికి రామానుజుల వారి సూచించిన మార్గంలోనే కైంకర్యాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ఆచార్య , నవీన్ ,జగన్ ,గోవిందుల శుభాశ్రీనివాసా చార్యులు, తిరుకందుర్యార్ ఆచార్య సౌమిత్, ఆచి శ్రీనివాస్ ,తిరుక్కందుర్యార్ గీతా , పద్మావతి , ఆలయ ఛైర్మన్ కొండ శ్రీనివాస్ , డైరక్టర్లు సంతోష్ ,నరేందర్ లు పాల్గొన్నారు





## విడిసిల అక్రమ కార్యకలాపాలపై ఉక్కు పాదంతో అణచివేస్తాం

చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమే

వి డి సి లు అక్రమ వసూళ్లకు, దందాలకు, సెటిల్ మెంట్లకు పాల్పడరాదు

ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించాలి

ఇప్పటివరకు జిల్లాలో 5 విడి సిలపై కేసులు నమోదు

విడిసి బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చే యాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి) గ్రామ అభివృద్ధి కమిటీలు ప్ర జలకు భారంగా ప్రజల వద్ద న్యాయస్థానాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించకుం డా గ్రామ అభివృద్ధి పేరుతో వ సూలను చేయడం చట్ట వ్యతి రేకమని ఆదిలాబాద్ జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. జిల్లా ఎస్పీ పో లీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, గ్రామ అభివృద్ధి కమి టీలు గత 15 సంవత్సరాల క్రి తం కొన్ని గ్రామాలలో గ్రామ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసు కోవడం జరిగింది. గ్రామాలలో గ్రామ అభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహాయ స హకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కో సం అభివృద్ధి కమిటీలు ఏర్పా టు చేసుకున్నారు. కాలక్రమ మైన ఈ గ్రామ అభివృద్ధి కమి టీల పేరుతో అభివృద్ధి కార్య క్ర మాలు కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు భూ తగాదాలు వివాహ సంబంధ తగాదాలు అన్నదమ్ముల తగా దాలు భార్యాభర్తల తగాదాల తో వారిని పిలిపించి అట్టి పం చాయతీలలో వారు వినని యె డల వారికి దండుగా వేసి చ ట్టం చేయవలసిన పనిని వారి చేతుల్లోకి తీసుకొని వాళ్లను పోలీస్ స్టేషన్ లకు, న్యాయ స్థానానికి ఆశ్రయించకుండా గ్రామ ప్రజలను తాము చెప్పిన విధంగా వినాలని, వినని ఎడ ల ఆ గ్రామం నుండి వెలివేస్తా ము అని భయభ్రాంతులకు గు రి చేయడం జరుగుతుంది. గ్రా మంలో డబ్బులు వసూలు చే యడానికి గ్రామ అభివృద్ధి పే రుతో బెల్ట్ షాపులను, ఇసుక అక్రమ రవాణాపై, కళ్ళు దుకా ణాలను వేలం వేయడం ఎక్కు వ ధర చెల్లించిన వ్యక్తికి ఆ గ్రా మంలో వస్తువులను అమ్మే వి ధంగా వసూళ్లను చేయడం చ ట్ట విరుద్ధం అని తెలిపారు. గ్రా మాభివృద్ధి పేరిట అక్రమ వ సూళ్లకు పాల్పడిన వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చే యబడతాయని అదేవి ధంగా గ్రామాలలో బెల్ట్ షాపులను, కళు ్ళ దుకాణాలను నిర్వహిం చుకోవడానికి అనధికారికంగా అనుమతులు జారీ చేయడా నికి వీడీసీలకు అర్హత లేదు. వారి అనుమతితో చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు నిర్వ హించే వారిపై, విడీసీలపై కేసు లు నమోదు చేయబడతాయ ని హెచ్చరించారు. ఎవరైనా గ్రా మ అభివృద్ధి వలన ఇబ్బందు లు ఎదుర్కొనే వారు దగ్గరలో ఉన్న తమ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని,భవిష్యత్తులో అసాంఘిక కార్యకలాపాలకు, ఎలాంటి బహి ష్కరణలను, వ సూళ్లకు పాల్పడిన చర్యలు తీ సుకోబడతాయని ఎవరిని ఉపే క్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలో ఐదు కే సులు నమోదు అయినట్టు వా టి వివరాలు తెలియజేస్తూబేల పోలీస్ స్టేషన్ లో, జైనత్, బోథ్, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లలో వీడీసీలపై కేసులు నమో దు అయినట్లు ఎస్పి తెలిపా రు.గతంలో సాంగ్వి, సాంగిడి గ్రామాలలోని విడీసీలపై ఇసుక ట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై కేసులు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. రెండు రోజుల క్రితం జైనథ్ బోరాజ్ మండలాలలోని పెండలవాడ సాంగ్వి గ్రామాల లోని వీడిసి సభ్యులు భూమా రెడ్డి, అతని సోదరుడు రాంరెడ్డి పై ఇసుక తరలింపులో ట్రాక్టర్ల వద్ద 500 రూపాయల వసూ లు చేసినట్లు దానిపై జైనథ్ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రోడ్లపై పశువులను వదిలే యజమానులపై కేసులు నమోదు

రోడ్లపై నిర్లక్ష్యంగా ఉన్న పశువు ల వల్ల ప్రమాదాలు

ఇచ్చోడ వద్ద జరిగిన ప్రమాదంలో పశువుల యజమానిపై కే సు నమోదు

ప్రమాదంలో 13 మందికి గా యాలు, ఒకరి మరణం

ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్

ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి) ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ రోడ్డు వద్ద జరిగిన బస్సు,లారీ, ఆటో ప్రమాదంలో నిర్లక్ష్యంగా రోడ్డుపై పశువులను వదిలిన యజమానిపై కేసు న మోదు చేసినట్లు ఉట్నూర్ ఏ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తె లిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న యజమానుల పట్ల తీ వ్రంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిం చారు. ఈ జంతువులు వాహ న ప్రమాదాలకు కారణ మవు తాయి, ఆస్తికి నష్టం కలిగిస్తా యి, ట్రాఫిక్ ను అడ్డు కుంటా యి, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి అని తెలి పారు. కోకస్ మన్నూర్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో పశు వుల యజమాని రావు సబ్ షిండే ముక్రా కె గ్రామానికి చెం దిన వ్యక్తి పై కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో 13 మందికి గా యాలైనయని ఒక మహిళ చ నిపోవడం జరిగిందని తెలిపా రు. పశువుల యజమానులు తమ జంతువులను సరిగ్గా భ ద్రపరచాలని, రోడ్ల దగ్గర నిర్ల క్ష్యంగా వదిలివేయవద్దని తెలి పారు. పాటించక పోతే జరిమా నాలు, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిం చారు.





## కేంద్ర ప్రభుత్వం కుల జనగణన నిర్ణయం పట్ల హర్షం

ప్రధాని నరేంద్ర మోడీ చిత్రప టానికి పాలాభిషేకం

ఇచ్చోడ రూరల్ మే 2, (ప్రజా జ్యోతి) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల జన గణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకో వడం పట్ల ఇచ్చోడ మండల బిజెపి నాయకులు హర్షం వ్య క్తం చేశారు.ఇచ్చోడ మండల కేంద్రంలో బీజేపీ ఇచ్చోడ మం డల నాయకులు కేంద్ర ప్రభు త్వం జనగణన తొ పాటు కుల గణన చేయాలనీ కేంద్ర కాబినె ట్ నిర్ణ యించడాన్ని స్వాగతి స్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మో డీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బీజే పీ మండల పార్టీ అధ్యక్షులు తహరే రమేష్, నాయకులు గుమ్మడి బీమ్ రెడ్డి, కొల్లూరి శేఖర్, పెందూర్ తులసి రాం, దామోదర్ పాటిల్, అంబేకర్ పాండురంగ్, కసల్ చంద్, కాత్లె విట్టల్, సత్య ప్రకాష్, కేంద్రె నా రాయణ తదితరులు పాల్గొ న్నారు.



## మహిళల భద్రత సురక్షతకై షీ టీంల నిర్వహణ

జిల్లాలో విస్తృతంగా షీ టీం అవగాహన కార్యక్రమాలు

మహిళలను వేధించిన, మహి ళ ల సమస్యల కై

అందుబాటు లో ఆదిలాబాద్ షీ టీం

గత నెలలో 110 గ్రామాల సందర్శన,

42 హాట్స్పాట్ తనిఖీ

4 ఎఫ్ఐఆర్ ల నమోదు, 10 ఈ పెట్టి కేసుల నమోదు

6 కౌన్సిలింగ్ నిర్వహించి సమ స్యల పరిష్కారం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి) మహిళల భద్రతకై రక్షణకై ఆ దిలాబాద్ జిల్లా షీటీం బృందా లు అందుబాటులో ఉంటూ స మస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుం దని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు.ఈ సందర్భంగా జిల్లా ఎ స్పీ మాట్లాడుతూ జిల్లా వ్యా ప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృం దాలు యువతులకు, విద్యార్థి ని విద్యార్థులకు, పని స్థలాల లో మహిళలకు ప్రత్యేకంగా 21 అవగాహన కార్యక్రమాలు ని ర్వహించి చైతన్య పరచడం జ రుగుతుంది. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో షీ టీం బృందాల ద్వారా నాలుగు ఎఫ్ ఐ ఆర్ కే సులు, పది ఈ పెట్టీ కేసుల న మోదు చేయడం జరిగిందని తె లిపారు. షీ టీం బృందాలు నెల రోజులలో 110 గ్రామాలు సం దర్శించి అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు. ఆది లాబాద్ షీ టీం బృంద సభ్య లు చాకచక్యంగా ఉంటూ హైద రాబాద్ వివిధ ప్రదేశాలలో ఉం డి మహిళలను వేధిస్తున్న వారి ని ఆదిలాబాద్ కి రప్పించి కేసు లను నమోదు చేయడం జరి గిందని తెలిపారు. ఆపత్కాల సమయంలో ఆదిలాబాద్ షి టీం బృందాలను సంప్రదించా లంటే 8712659953 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్ర దించాల న్నారు. ఆరు కౌన్సిలింగ్ కార్య క్రమాలు నిర్వహించి కుటుంబ కలహాలను మహిళల పట్ల జ రిగే కలహాలను పరిష్కరించ డం జరిగిందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 42 హా ట్స్ పాట్లను గుర్తించి వాటిని ప్ర తి వారం ఆకస్మికంగా తనిఖీ చే స్తూ పర్యవేక్షించడం జరుగు తుందని తెలిపారు. ఈ అవ గాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు సైబర్ నేరాల పై, సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.



## పదవ తరగతి టాపర్, బిసి ఉత్తమ పురస్కారం విద్యార్థులకు ఘణ సన్మానం

**సిరికొండ మే 2, (ప్రజా జ్యోతి)** 10వ తరగతి ఫలితాల్లో ఉత్త మర్యాంకు సాధించిన సిరికొం డ గ్రామానికి చెందిన రైతుకు టుంబ విద్యార్థి జింక సాయి ప్ర సాద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉత్తమ పురస్కా రం పొందిన సూర్యవంశీ స్నేహ ల్ లను శుక్రవారం సిరికొండ గ్రా మస్థులు ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన సిరికొండ విద్యార్థు లకు రాష్ట్రస్థాయి లో వెనుకబ డిన తరగతుల సంక్షేమ శాఖ ఉత్తమ పురస్కారం పొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పెంటన్న, చందు, లతీఫ్ మా ట్లాడుతూ రైతు కుటుంబాల్లో పుట్టి పెరిగి జిల్లా, రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనపరచడం చాలా అభినందనీయకరమైన విష యమని, ఇలాంటి విద్యార్థు లను ఆదర్శంగా తీసుకొని మి గతా విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. సిరికొండ మండలం ను రాష్ట్రస్థాయిలో నిలపడం కోసం విద్యార్థులు ఇంకా కష్టపడాలని, ఇష్టంగా చదివి ఉత్తమ ర్యాంకులు సా ధించాలని, రానున్న రోజుల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిరి కొం డ సిరి సంపద మార్కెట్ షెడ్ చైర్మన్ ప్రకాష్ పటేల్, మాజీ వార్డ్ మెంబర్ లస్మన్న, రాజు సంతోష్, సిరికొండ నాయకులు ప్రభాకర్, శంకర్, నర్సింలు, ఆజ్గర్, ఇస్తారి, నారాయణ, అ క్తార్ పాషా, హమీద్, మల్లేష్, దత్తురాం, శంకర్, గంగన్న, సా మాజిక కార్యకర్త గుగ్గిల్ల స్వా మి తదితరులు పాల్గొన్నారు.



## పెంబిలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మారుమూల మండల కేంద్ర ములో శు క్రవారం రాత్రి ఆది లాబాద్ పార్లమెంటు స భ్యు లు గోడం నగేష్ చత్రపతి శివా జీ మహారాజ్ విగ్రహాన్ని ఆవి ష్కరించారు. ఆదిలాబాద్ పా ర్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఖానాపూర్ నియోజక వర్గంలో ని పెంబీ మండల కేంద్రంలో చ త్రపతి శివాజీ మహారాజ్ విగ్ర హాన్ని ఆవిష్కరించిన అనం తరం ఏర్పాటు చేసిన ఈ కా ర్యక్రమంలో నిర్మల్ జిల్లా బిజె పి అధ్యక్షులు రాథోడ్ రితేష్, మండల పార్టీ నాయకులు కా ర్యకర్తలు తదిత రులు పాల్గొ న్నారు.

# కేంద్ర ప్రభుత్వం కుల, జన, గణన చారిత్రాత్మక నిర్ణయం

### ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు దోహదపడుతుంది

### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

### దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి కి పాలాభిషేకం



**ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల జన గణన నిర్ణయం ఎంతో ప్రతిష్టాత్మక మైనదని, దీనిని అందరూ స్వా గతించాల్సిందేనని, ఈ నిర్ణ యం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ అం దరూ సహకరించాలని అదిలా బాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ కోరారు. దేశ భవి ష్యత్తు అదృష్ట దేశ ప్రధాని న రేంద్ర మోడీ దేశ ప్రజల జన గణన మరియు కులగనను చేయాలని నిర్ణయించారు. దీ నికి గాను దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ దేశంలో జనగణన ఎంత ముఖ్యమై న దో అలానే కుల గనన కూడా అంతే ముఖ్యంగా భావించాల ని అన్నారు. ఏ వర్గానికి చెంది న వాళ్ళు తెలిసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారని కేం ద్ర ప్రభుత్వం ద్వారా తెలియ జేయడం జరిగిందని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు కూ డా ఈ కుల గణన అనేది ఉప యోగపడే విధంగా ప్రతి వర్గాని కి అన్ని విధమైన పథకాలు అందే విధంగా ఈ కుల గణన ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నిర్ణయం దేశం లో ప్రజలకు మంచి జరిగే వి ధంగా ఉపయోగ పడుతుంద ని, కేంద్ర ప్రభుత్వం కుల గణన విషయాన్ని తీసుకొచ్చిందని అ న్నారు. దీనికి గాను అదిలాబా ద్ ఎమ్మెల్యేపాయల్ శంకర్, ఎంపీ గోడం నగేష్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినంద నలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షు లు బ్రహ్మానందం, పట్టణ అధ్య క్షులు వేదవ్యాస్, జోగు రవి, రవి రెడ్డి, భూమేష్, రాకేష్, సు భాష్, దయాకర్ బిజెపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.



## చెరువుల పునరుద్ధరణ పనులను పరిశీలించిన ఏటీఈ ఫౌండేషన్ సభ్యులు

**ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి)** నీతి ఆయోగ్ యొక్క సరోవర్ సమృద్ధి పైలట్ పథకం కింద, ఆదిలాబాదు జిల్లాలోని నా ర్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ పరి ధిలో 14 చెరువులలో మట్టి పూడికతీత కొరుకు పునరుద్ధ రణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో శుక్రవారం ఈ కా ర్యక్రమంలో భాగంగా, ఏటిఈ ఫౌండేషన్ కు చెందిన అమిత్ చంద్రా, కనికా, నీతి ఆ యోగ్ పిఎంయు యూనిట్ కు చెంది న తేజస్వి నీ కలసి నార్నూర్ లోని చెరువులను సందర్శించా రు. వారు స్థానిక రైతులతో మాట్లాడి మట్టి కొరుకు పనుల ను సమీక్షించి ఈ చర్యలు ప్రాం తంలో జల సాధనలను పున రుద్ధరించడానికి, నీటి సంరక్షణ ను మెరుగుపర్చడానికి దోహద పడతాయని ఆన్నారు. అనం తరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సమావేశమై వారి అమూల్య మైన అభిప్రాయాలు, సూచన లను జిల్లా కలెక్టర్ కు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఐటి డిఎ పిఓ ఖుష్బూ గుప్తా, ట్రైనీ కలెక్టర్ సలోని, డి ఎఫ్ ఓ ప్ర శాంత్ బాజీరావ్ పాటిల్, సం భందిత అధికారులు తదితరు లు పాల్గొన్నారు.



## బాసరలో ఘనంగా గోదావరినది నిత్యహారతి

### హారతి కార్యక్రమంలో పాల్గొన్న అమ్మవారి భక్తులు..

**బాసర మే 2 (ప్రజా జ్యోతి)** కాశీ పుణ్యక్షేత్రంలో నిరంతరాయంగా జరుగుతున్న గంగా హారతి మాదిరిగా గోదావరి పరివాహక ప్రాంతంలో వెలసిన నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలో నిత్య గంగా (గోదావరి) హారతి కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు శ్రీ వేద భారతీ పీఠం పండితులు,గ్రామ ప్రజలు తెలిపారు. వేద విద్యానంద గిరి స్వామి బాసరలో వేద భారతీ పీఠం అభివృద్ధి ట్రస్టును ఏర్పాటుచేసి వేద పాఠశాల,గోశాల, నిత్య గంగా (గోదావరి) హారతిని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముందుగా పవిత్ర గోదావరమ్మ తల్లికి అభిషేకం,అర్చన పూజలు నిర్వహించి వేదాల విశిష్టతను భక్తులకు వివరించారు. వేద ఋషి కుమారులు గోదావరి నదికి పంచ హారతి,నాగ హారతిని ఇచ్చారు.అనంతరం ఈ కార్యక్రమంలో సతీష్ రావు గంగారావు నుకం రామారావు విజయరావు సంజీవరావు మల్కన్నా గణేష్ గంగాధర్ పలువురు మాట్లాడుతూ లోక కల్యాణం కోసం వేద పీఠాన్ని ప్రారంభించి హైందవ ధర్మ పరిరక్షణకు వేద విద్యానంద గిరి స్వామి ఆధ్వర్యంలో కృషి చేస్తున్నారని వారు తెలిపారు.

# రైతుల నుండి అక్రమంగా జొన్నలు కొనుగోలు చేస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### మాదాపూర్ లో తనిఖీలు

### 512 జన్నల బ్యాగులు సీజ్

**ఇచ్చోడ రూరల్ మే 2, (ప్రజా జ్యోతి)** వ్యాపారస్తులు రైతుల నుండి అక్రమంగా జొన్నలు కొనుగోలు చేసి నట్లయితే చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా హెచ్చరించారు. ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇచ్చోడ మండలం రై తులు ఈ రబీ సీజన్ లో పం డించిన జొన్న పంట దళారుల కు అమ్మకుండా ప్రభుత్వం నిర్ణ యించిన యం.యస్.పి ధరకు ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్లో నే విక్రయించాలని స్థానిక అధి కారులు సూచించారు. శుక్రవా రం స్థానిక రెవెన్యూ, వ్యవసా య, పోలిస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా ఇచ్చో డ మండలంలోని మాదాపూర్ గ్రామంలోని ఎండీ సజ్జద్ కు చెందిన వ్యవసాయ క్షేత్రంలోని పశువుల కొట్టంలో సుమారు 512 జొన్న సంచులు కనుగొ న్నారు. ఎలాంటి ఆధారములు లేనందున సీజ్ చేసి వాటిని తదుపరి చర్య తీసుకునే వర కు ఏఇఓ కి తదుపరి ఉత్తర్వు లు వచ్చేవరకు సురక్షితంగా ఉంచేందుకు అప్పగించారు. ఎ లాంటి ఆధార పత్రాలు లేకుం డా ఎవరైనా అక్రమ రవాణా చేసినా, అక్రమంగా నిల్వ ఉం చిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొనగలమని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

